మా వదిన

కొల్లూరు సూర్యకుమారి

'వదినా కాస్త జడవేద్దూ తొందరగా. కాలేజీకి టైమయిపోతూంది' అంటూ వెళ్ళాను.

'మరీ అంత ఇదా! ఇరవై ఏళ్ళు వస్తున్నా నేను జడవేయాలిటమ్మా. కాస్త పనుంది. ఇవాళ్టికి నువ్వేసుకోమ్మా జడ' అంటూ ముందుకు సాగింది, వదిన.

'అంత అర్జంటు పనా? ఓహో, మీ వారికి మేలుకొలుపు పాడాలా. లేకపోతే పళ్ళు తోమాలా?' వదినతో హాస్య మాడాను.

'అన్నా చెల్లెళ్ళకి ఆ మాత్రం పోలిక లేకపోతే ఎలా? చెల్లెలికి జడవేసుకోటం రాదు. అన్నగారికి పళ్ళు తోముకోడం రాదు' నవ్వుకుంటూ వెళ్ళిపోయింది వదిన.

'వదినా జడవెయ్యకుండా తప్పుకున్నావు కాని కాస్త భోజనం పెడతావా?' పుస్తకాలు సర్దుకుంటూ అరిచాను వంటగదిలోకి వినిపించేలా.

'ఇవాళ్టికి ఆ పనికూడా నువ్వే చేసుకోమ్మా. ఆడబడుచూ ఇవాళ! చాలా పనుంది నాకు.'

'ఏమిటి వదినా తమాషాకా నిజంగానా? రేపు నన్నే వంటకూడా చెయ్యమంటావు కాబోలు.' ఆశ్చర్యంగా అన్నాను.

'తప్పుతుందా తల్లీ ఎంత చదివినా వంట రాకపోతే, రేపు మా తమ్ముడుగారు వస్తే ఏంచేస్తావో ఎలా వండి పెడతావో ... అందుకు కాస్త ఇప్పట్నుంచే నేర్చుకోవాలి.'

'అప్పటి మాట దేవుడెరుగు. నాకు టైమయిపోయింది వెళ్తాను మరి.'

'నిజంగానే వెళ్ళేవు, చిన్నీ. ఇవాళ చిన్న పనుంది. ఇవాళ్టికి కాలేజీ మానేయి. మీ అన్నయ్యే చెప్పమన్నారు'

'కాలేజ్ మానడ మెందుకు? ఏం పనో చెప్పు చేస్తాను.'

'ఏమిటి చిన్నీ కాలేజ్ అంటే అంత శ్రద్ధ వచ్చేసింది. ఈ సారి కొంపతీసి పాసైపోతావా?' అన్నయ్య కాఫీతాగుతూ ఎగతాళి చేస్తున్నాడు.

'ఇదేమిటి మీరే ఇలా అంటే చిన్నికెంత ఇదిగా ఉంటుందో ఆలోచించండి' వదిన నెమ్మదిగా అన్నయ్య చెవి కొరికింది.

'పెద్ద నేను పాసయి ఉద్యోగం చేయాలా. ఏం? ఎప్పటికో అప్పటికి పాసౌతాను' లోపల బెంగగావున్నా ధీమాగా అన్నాను.

'కరెక్టుగా అన్నావే చిన్నీ నీకు చదివి తీరాలని ఏం లేదుగా. నీలాంటివాళ్ళుంటే మిగిలిన వాళ్ళకి ఛాన్సుంటుంది.'

'మాటల్లో పెట్టి కాలేజికి టైము కాస్తా దాటగొట్టేశావే' ఆశ్చర్యంగా నవ్వుతూ అంది వదిన. అన్నయ్య తన గదిలోకి వెళ్తాంటే నేను టైం చూసేసరికి అరగంట దాటిపోయింది. ఇంకేం కాలేజి? పుస్తకాలు బల్లమీద పడేసేను.

'సరేకాని ఏమిటి నాతోపని? ఇప్పటికైనా చెప్పడానికి ముహూర్తం కుదిరిందా ఇంకా లేదా.'

'ముహూర్తం దగ్గర పడవచ్చిందిలే, ఇంకెంతోసేపు లేదు. నువ్వు తొందరగా తెమలాలి' అంటూ వదిన 'మరి మీరు బజారుకు వెళ్తారా?' అని అన్నయ్య గది వైపుకి ముఖంతిప్పి అరిచింది.

'ఎక్కడికి వెళ్తామేమిటి వదినా'

'ఎక్కడికా నువ్వు ముందు పద' అంటూ మేడఎక్కించి, నా బీరువాలోంచి బెనారస్ పట్టుచీరతీసి కట్టించింది. రాళ్ళ నెక్లెసు తీసిపెట్టింది. నా కయోమయంగా ఉంది. అన్నయ్య బజారునుంచి ఏవేవో

స్వీట్సు తెచ్చాడు. నా తలనిండా పువ్వులు పెట్టింది, వదిన.

'ఏమిటి వదినా ఇదంతా, నాకేం అర్థం కావడంలేదు'

'పిచ్చిపిల్లా మా తమ్ముడుగారు వస్తారట నిన్ను చూసుకోడానికి' అంటూ ఆప్యాయంగా తల నిమిరింది.

'ఏమిటి వదినా ఇందుకా ఈ అట్టహాసం' విసుగు ప్రదర్శించినా సిగ్గుతెరలు కమ్మాయి. వదిన ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. 'వదినా' అంటూ ఆమె కౌగిలిలో ఆప్యాయతను వెతుక్కున్నాను.

'చిన్నీ ఏమిటీ మొద్దునిద్ర ఇంకా. అప్పుడే 'వదినా' అంటూ పలవరించేస్తున్నావు.' అంటూ అమ్మవచ్చి లేపడంతో గబగబా లేచి కూర్చున్నాను. నా కలని తల్చుకుని నేనే నవ్వుకున్నాను. అన్నయ్య దగ్గరకెళ్ళి వెంటనే చెప్పేశాను. 'వదిన అంటే అంత ఆప్యాయంగానూ ముద్దుగా చూసుకోవాలి' అనుకున్నాను.

'అన్నయ్యా! కలలో వదిన ఎంత ఆప్యాయంగా చూసిందనుకున్నావు. మరి నిజమైన వదిన ఎలా ఉంటుందో ?' అని కలంతా చెప్పేశాను.

అన్నయ్యకూడా గంభీరత్వాన్ని తెచ్చిపెట్టుకున్నాడు, లోలోన మురిసిపోతూ వదినన్నగానే.

'సరే చెప్పటం అయిందా' అన్నాడు పైకిమాత్రం. 'ఆ అయింది వెళ్తాలే, అన్నయ్యా. నీ డ్రీమ్స్‌లో మధ్య నేను పానకంలో పుడకలా' చిరుకోపం నటిస్తూ తర్వాత నవ్వుకుంటూ వెళ్ళిపోయాను.

పెళ్ళిపందిరి వేసేసారు. పెళ్ళికళ వచ్చేసింది. ముగ్గులతో నేలంతా కన్నుల పండుగగా ఉంది. తోరణాలతో గుమ్మాలన్నీ నిండిపోయాయి. ఎవరిపనుల్లో వాళ్ళున్నారు. అన్నయ్య ఊహాగానాల్లో హడావిడిగా పరిగెడుతున్నాడు. నాకే ఏపనీ లేదు. అన్నయ్యను హాస్యం చేద్దామనిఉన్నా ఎందుకో 'డిస్టర్బ్ చెయ్యడం ఎందుకని' మనసు చెప్తోంది.

పెండ్లి ఘనంగా జరిగిపోయింది. వదిన వచ్చేసింది. నా ఆనందానికి అవధులు లేవు. వదిన ఎప్పుడు గదిలోంచి బయట కొస్తుందా అని కాచుకుని వున్నాను, కాలు గాలిన పిల్లిలా. ఎంతకూ రాలేదు. అన్నయ్య వచ్చాడు.

'చిన్నీ మీ వదినకి కాఫీ కావాలిట. కాస్త తెచ్చి పెడుదూ!' నిర్ఘాంత పోయాను. అన్నయ్య వదినకు లొంగి పోయాడు. వదినచేతిలో కీలుబొమ్మ. ఎంతయినా ఇంత దారుణమా!

'ఏమమ్మా! ఆడబడుచూ, ఇప్పటికైనా లేస్తావా? ఇదిగో కాఫీకూడా తెచ్చాను' అంటూ వదిన నన్ను లేపి హాస్యమాడుతుందని నేనూహించాను. అంతా తారుమారయింది.

'ఇదిగోనండి వదినగారూ! కాఫీ. ఇకనైనా లేస్తారా'? కాఫీకప్పు తీసుకుని వెళ్ళాను వదిన గదిలోకి: అప్పటికైనా

వేంకటరమణ సాహిత్య పదావళి - 4.

రు. 2300 గెలుపొందండి

ముగింపు తేది 19-9-69

(భారత సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి, నిర్వహించబడుతున్న సాహిత్య పోటీ)

ఆల్‌కరెక్టు రూ. 1200, ఒక తప్పుకు రూ. 600, రెండు తప్పులకు రూ. 300, మూడు తప్పులకు రూ. 200

సూచన: ఆధారముల సహాయంతో మీరు కాదనుకొనే పదమును కొట్టివేయండి.



ఈ నిబంధనలకు బద్ధుడనై పోటీలో పాల్గొనుచున్నాను.

పేరు...

అడ్రసు...

ముఖ్య నిబంధనలు: (1) ఆధారములు భారతీయ రచయితల పుస్తకమునుండి తీసికొనబడినవి. రచయిత తన పుస్తకములో వాడినపదమే సరియైనది. (2) కూపను ఒక్కింటికి ఒక రూపాయి ప్రవేశరుసుము M.O. ద్వారాగాని, క్రాస్‌చేయని I.P.O. ద్వారాగాని నగదు రూపముగాగాని పంపించవలెను. కూపనుతో M. O. రశీదు జతపర్చవలెను. (3) విజేతల పట్టికకు 15 పై. ల పోస్టేజి పంపించవలెను. (4) ఒకరు ఎన్ని కూపనులైనను పంపించవచ్చును. మా కూపనులు ముగింపు తేదీ నాడుకూడ ఎక్స్‌ప్రెస్ పోస్టుద్వారా పంపవచ్చును.

అడ్రసు: మేనేజరు, వేంకటరమణ సాహిత్య పదావళి, వరంగల్-2. (A.P)

పదావళి 3 కి సొల్యూషన్ :— ప్రపంచం, ప్రేమంటే, త్యాగాలు, ఆలుమగలు, ఆలోచనలు, శీలం, త్యాగమూర్తులు, వింత, నిస్సహాయులు, ధర్మ, ప్రపంచం, ముఖ్యంగా.

ఆధారములు

(1) బ్రతుకులో ఎవరైనా తప్పుదారి తొక్కటానికి కారణం మంచి దారిలో ఉన్న మంచి/సుఖం తెలియకపోవటమే. (2) ఆడదాని కంటే మగవాడే వెయ్యిరెట్లు యెక్కువ ఆత్మసంఘర్షణ/ రక్తితో బాధపడతాడు. (3) నేటి సాంఘిక పరిస్థితుల్లో స్త్రీ పునర్వివాహం సులభం కాకున్నా అసంభవం/ అసాధ్యం మాత్రం కాదు. (4) అనుభవం వంటి గురువూ, ఊహాసుందరి వంటి ప్రేయసి/భార్యా లేరు. (5) సానుభూతి చూపేవారున్నప్పుడు కష్టాల్ని/బాధల్ని భరించటం అంత కష్టం కాదు. (6) ప్రభువుగా రాజముద్రిక చేతపట్టడం కన్నా రైతుగా కాయకష్టం చేసి జీవించడంలో సుఖం/ ఆనందం ఉంది. (7) జీవితం ఓ అనుభవం! అనుభవాల సామూహికానుభవం! ఆ అనుభవం కోసమే ఈ రంగస్థలం మీద అడుగుపెట్టాడు జీవుడు/ మానవుడు. (8) మమతలకు క్రియాపరత కల్గించలేని వాడు ఆత్మాను / అంతర్గతానుబంధాన్ని పునీతభావ సంపదగా మార్చలేడు మానవుడు. (9) శరీరంలో సత్తువ తక్కువైతే కలిగే ఉద్రేకం/ ఆవేశం గుడ్డిది. (10) అనవసరంగా బరువు బతుకులకు పొంగు జీవితాలు నష్ట/కష్ట పెట్టుకోవడం ఎందుకూ. (11) బ్రతుకు బ్రహ్మలిఖితము/దైవాధీనము. చావు లేకుండ యముని చేత వరము గొనివచ్చువా రెవ్వరైన గలరా! (12) సర్వమును కాపాడువాడు సర్వేశ్వరుడు. మానవులు మరబొమ్మలు / నిమిత్తమాత్రులు.

మా వదిన

సిగ్గు పడుతుందని ఉద్దేశంతో. లేచి కూర్చుంది, వదిన ఖాళీకప్పు ఎదురైంది ఆమెకు.

'ఛ. ఏమిటిది ? లేచింది మొదలు పోస్తమేగా, ఈ ఇంట్లో' అని విసుక్కుంది వదిన.

నా ఆశ్చర్యానికి అవధులు లేవు. ఎమ్. ఏ వదిన వస్తుందంటే ఎంతో ఆనందించాను. చదువుకున్న వదినకదా ! సరదాగా ఉంటుందని ఊహించాను. చదువుకున్న కోడలు అమ్మకి అంతగా ఇష్టం లేకపోయినా, నేను నచ్చజెప్పి ఒప్పించాను. అప్పుడెలా ? అసలే అమ్మమనస్సు సున్నితమైనది. అమ్మనేం వినుక్కుంటుందో ప్రతిచోట అమ్మకి న్యాయం, మంచితనం కావాలి. వదిన హాయిగా పుస్తకం చదువుకుంటూ కూర్చుంది.

'ఎలాగైనా వదినని మార్చాలి' అనుకున్నాను. ఐనా రెండురోజులైనా చూడనిదే ఆవిడ మనస్తత్వాన్ని ఎలా అంచనా వేయడం ? ప్రొద్దున్న లేచింది మొదలు వదిన తన పనేదో చూసుకుని పుస్తకాలు పట్టుకునేది. అన్నయ్య ఆఫీసునుంచి రాగానే, అన్నయ్యకి అలవాటు లేకపోయినా వదినకోసం వాకింగుకి వెళ్ళేవాడు. ఇద్దరూ తిరిగి ఎనిమిది గంటలకు ఇల్లు చేరుకొనేవారు.

అమ్మను చదువురానిదానిగా ఊహించుకుంది, వదిన. కాని చదువున్నంత మాత్రాన్న సంస్కారం లేకపోతే ఏం ప్రయోజనమని గ్రహించలేక పోయింది జ్ఞానంలేని వదిన. నెల్లాళ్ళు గడచిపోయేయి. నేనూహించిన వదిన వేరు. మావదిన వేరు.

ఆరోజు క్లబ్ సెంటర్‌నుంచి నోటీసు వచ్చింది, యానివర్సరీ అని.వదినకుచెప్పాను.

'ఏం చేస్తారులే మహా పెద్ద !' వెళ్ళలేమి టన్నట్లు కసిసంగా అంది.

ఇటువంటి సమాధానం వస్తుందేమోనని ఊహిస్తూనే వెళ్ళాను కాబట్టి పెద్ద లెక్కచేయలేదు. వదిన మనస్తత్వాన్ని అన్నయ్యకూడా బాగా అర్థం చేసుకున్నాడు. ప్రక్కగదిలో షేవింగ్ చేసుకుంటూన్న అన్నయ్య వచ్చాడు మామాటలువిని.

'అదేమిటి సరూ ! క్లబ్బులంటే నీకు చాలా ఇష్టం కదా ! నువ్వు లేనిదే ఏ మీటింగూ జరుగదు అంటూ మీ నాన్నగారు గొప్పగా చెప్పారు' కాస్త ఎగతాళి కనిపించింది అన్నయ్య మాటల్లో.

'దానికీ దీనికీ తేడాలేదూ ! కాలేజిలో నేనే సెక్రటరీని. నేను లేకపోతే ఏపనీ జరగదు. మా ప్రిన్సిపాల్ నేను కనిపించకపోతే ఉండలేక పోయేవారు' నిజానికి ఒకప్పుడు అలా జరిగినా ప్రస్తుతం ఆ మాటల్లో గర్వం స్పష్టంగా కనుపిస్తూంది.

'నిజమే మరి. చిన్నీ! వదిన రాకపోయినా నేను వస్తాలే' అన్నాడు అన్నయ్య. నేను మెల్లగా జారుకున్నాను అక్కడనుండి. అన్నయ్యతో వదిన రాకుండా ఉండదు. ఎలాగూ వస్తుంది.



కార్యక్రమం ప్రారంభమయింది స్పెషల్ గెస్టుల సీట్లలో అన్నయ్యా వదినా కూడా కూర్చున్నారు. ఆ సెంటరుకి అమ్మ ప్రెసిడెంటు అవడం వల్ల కలెక్టరుగారి భార్య ప్రక్క స్థానం లభించింది. ప్రేయర్‌సాంగ్ వంతు నాది. నా కంఠాన్ని గాళగాత్రం అని అంటారు అంతా, ఏ మీటింగు జరిగినా పాట వంతు నాదే. అప్పటికే మా వదిన ముఖం ఎర్రబడి పోయింది, నా పాట విని మరింత సిగ్గుతో, ఈర్ష్యతో నిండిపోయింది. అమ్మ పెద్ద చదువులు చదవక పోయినా ఆవిడ మంచితనమే ఆవిడకి ఆ స్థానమిచ్చింది.

మీటింగ్ అయిపోయింది. ఉపన్యాసాల్లో ఆ సెంటర్‌ని చాలా మెచ్చుకున్నారు. ఆ గ్రామంలో పెద్ద క్లబ్బులుగాని, సంస్థలుగాని ఏంలేవు. అందరికీ ఉపయోగపడేలా ఒక కుట్టు సెంటరు పెట్టింది. అందరూ చదువులకే వెళ్ళిపోతే మరి నిరుద్యోగ సమస్య పెరిగిపోతూంది. కుట్లు, అల్లకలు మొదలైనవి నేర్చుకుంటే కాలక్షేపం లేని వారికి బోలెడు కాలక్షేపం. ఆర్థికంగా వెనకబడినవారు ఈ విద్యవలన సంపాదించుకోవచ్చును.

అమ్మ ప్రారంభించిన ఈ సెంటర్ని అందరూ ప్రశంసిస్తున్నారు. కలెక్టరుగారి భార్య, ఆవిడ ఉపన్యాసంలో ఈ సెంటర్ని, దీనికి అంతకూ కారకురాలైన అమ్మని మెచ్చుకున్నారు. ప్రతిచోటా ఉన్న మామూలే మా ఊళ్ళోనూ ఉంది. కొందరు ఈర్ష్యపడ్డారు. అసూయపడ్డారు. కాని వాళ్ళని ఎవరూ లేవనెత్తడానికి ప్రయత్నించలేదు. కలెక్టరుగారి భార్యతో అమ్మ హిందీలో, మాట్లాడడం విని వదిన ఆశ్చర్యపోయింది వదిన ముఖంలో రంగులు మారాయి. ఒక ప్రక్కనుంచి నేను ఒక కన్నుంచాను వదినమీద.

అందరూవచ్చి అమ్మచుట్టూ చేరారు. ఎవరుకుట్టిన దుస్తులను వారు ప్రదర్శించారు. గోడలకు పెట్టినవి, మొదలైనవన్నీ తీసుకుంటున్నారు కొందరు. అమ్మ అందరితోనూ ఎంతో ఆప్యాయంగానూ చనువుగానూ మాట్లాడుతోంది. నాకంటే పెద్ద వాళ్ళందర్నీ నేను స్వయంగా వెళ్ళి పలుకరించాను.వదినని ఎవరూ పలుకరించలేదు, మాట్లాడలేదు. ఆమె ఉనికిని ఎవరూ గ్రహించలేక పోయేసరికి కాస్త

ఉడుకుమోత్తనం వచ్చింది. ఎలాగో ఫంక్షన్ అయేవరకూ నిగ్రహించుకుని కూర్చుంది, పటిన ఎమ్. ఏ. ఇంటికి వచ్చేం అందరం ఎంబాసిడర్‌లో. అమ్మ డైనింగ్ హాలువైపు నడచింది. నేను మేడ ఎక్కబోతున్నాను. నాగదిలోకి వెళ్లడానికి.

'ఏంమ్మా చిన్ని, నీకు పాటవచ్చని మాటమాత్రమైనా చెప్పలేదేం. అంత పరాయిదాన్నా.'

'వదినా, నన్నెందుకు నిష్ఠూరంగా మాట్లాడతావు? అడక్కుండా చెప్పడం నాకు చేతకాదు. పోనీ ఇప్పుడైనా తెలిసిందిగా, నా అమ్మ ఆర్ట్స్ ప్రెసిడెంట్. అడిగావు కనుక చెప్తున్నాను.' అంటూ మేడమీదకు వెళ్లిపోయేను.

అప్పుడే కారు గేరేజ్‌లో పెట్టొచ్చి వస్తూన్న అన్నయ్య మా సంభాషణ విన్నాడు. వదిన ప్రవర్తనకు అన్నయ్యకు విసుగెత్తినట్టుంది.

'ఏమిటి సరూ! మా చెల్లెల్ని ఏమిటంటున్నావు' నవ్వుతూవచ్చాడు అన్నయ్య. వదినకు మరీ కోపంవచ్చింది.

మర్నాడు ప్రొద్దుటేలేచి అమ్మకు అన్నిపనులూ సాయం చెయ్యడం చూసిన నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. నిర్ఘాంతపోయి నించున్నాను. తర్వాత అర్థమయింది.

మాకు చిన్నప్పటినుంచీ అమ్మ బోధించేది; ఎంత మహానుభావులైనా వారిని మించిన వారొకరుంటారని. ఆ విషయమే ఆ రాత్రంతా అన్నయ్య వదినకు బోధించాడని గ్రహించగలిగాను.

'ఎందరో మహానుభావులు...' అనే త్యాగరాజు రచించిన పంచరత్న కీర్తన పాడాను. వదిన కాఫీ కలుపుతూ ఉంది. వదిన సిగ్గుతో, కోపంతో నావైపు చూసింది. 'మనకన్నా గొప్పవారు ఎప్పుడూవుంటారు త్యాగరాజు ఎంతచక్కని పంచరత్న కీర్తనను చేసాడో' అని మాట మార్చేను.

* * *

మరునాడు...

'ఇవాళ ఆదివారంకదూ! అన్నా చెల్లెళ్లకి ఎనిమిదింటికి తెల్లవారిందా?' అంటూ కాఫీతెచ్చి మా ఇద్దరికీ బల్లమీద పెట్టింది వదిన. వదినలోని మార్పుకు అమ్మ తృప్తిగా నవ్వుకుంది.

AG.33 TL

నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

వీటికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి: నొప్పి • తల నొప్పి • ఒళ్ళు నొప్పి • ఫ్లూ • జ్వరముతో కూడిన జలుబు • కీళ్ళ నొప్పి • గొంతుక నొప్పి • పంటి పోటు.
మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ. లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకొనవలెను.
క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' నొప్పిని నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి ఆధునికమైన సాధనము.



క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ (N) తయారు